క్లుప్తంగా

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు దేగాం జట్టు ఎంపిక



ఎంపికైన జట్టుకు నగదు అందిస్తున్న సర్పంచ్ సరిత శ్రీనివాస్

భైంసారూరల్: ఇటీవల సీఎం కప్ పోటీల్లో మండలస్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చి దేగాం జట్టు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే దేగాం కబడ్డీ జట్టుకు సర్పంచ్ దంపతులు సరిత–శ్రీనివాస్ రూ.5వేల నగదు అందజేశారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మాజీ జెడ్పీటీసీ సూర్యకాంత్‌రెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



లెక్చరర్లను సన్మానిస్తున్న గ్రామస్తులు

కుంటాల: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరణ చేసినందుకు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం జిల్లా కార్యదర్శి కార్గ వినోద్ పేర్కొన్నారు. ఆదివారం కుంటాల గజ్జలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు లెక్చరర్లను సన్మానించారు. లెక్చరర్లు కదార్ల హరిప్రసాద్, తోట శివరాజ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి, గ్రామస్తు జక్కని గజేందర్, గంగయ్య, చిప్ప సంజీవ్, ఒడ్నం రాము, వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జామ్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

సారంగాపూర్: మండలంలోని జామ్, యాకర్‌పెల్లి, జౌళి, సారంగాపూర్, గ్రామాల్లో పీఏసీఎస్ కౌట్ల(బి) ఆధ్వర్యంలో పీఏసీఎస్ అధ్యక్షుడు అయిర నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచులు మురళీకృష్ణ, సుజాత, రమణ, నాయకులు నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిమహ్మద్, ఆయిటి చందు, పీఏసీఎస్ సీఈఓ సలీమ్, రైతులు తదితరులు ఉన్నారు.

ముధోల్: మండలంలోని వెంకటాపూర్, తరోడా గ్రామాల్లో పీఏసీఎస్‌చైర్మన్ వెంకటేశ్ గౌడ్ ఆదివారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలిద్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బండారి గంగాధర్, వెంకటాపురం సర్పంచ్ సాయినాథ్, నాయకులు రవికిరణ్‌గౌడ్, బోజేందర్, యహియాకాస్, లతీఫ్, సాయిలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు



ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న దశరథ్

కుంటాల: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రతి ఆదివారం సంత నిర్వహిసారు. గజ్జలమ్మ ఆలయంతోపాటు సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ దేవాలయానికి ఇదే మార్గం గుండా భక్తులు వెళ్తుంటారు. ఆదివారం ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో 15 నిమషాల పాటు ఎక్కడిక్కడే వాహనాలు నిలిచిపోయాయి. అక్కడే ఉన్న బీఆర్ఎస్‌జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి పెంట దశరథ్ వాహనాలను క్లియర్ చేయించాడు.

ఆర్థికసాయం

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన బి.సుమలతకు రెండు కిడ్నీలు దెబ్బతింది. గ్రామానికి చెందిన గణపతిమల్లన్న యూత్ సభ్యులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. సర్పంచ్ సాదాని శ్రీకాంత్‌యాదవ్, యూత్ సభ్యులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఓ వివాహానికి నిర్మల్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ బాలు ఆదివారం వచ్చాడు. పెళ్లికుమార్తె వారి ఆర్థిక పరిస్థితి గమనించిన బాలు రూ.3వేల ఆర్థికసాయం అందించి ఉదారతను చాటుకున్నాడు.

మృత్యుపాశాలు..

- గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు
- వర్షాలకు విరిగిన స్తంభాలు
- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు



లోకేశ్వరం శివారు ప్రాంతంలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

లోకేశ్వరం/లక్ష్మణచాంద: గ్రామాల్లో విద్యుత్ తీగలు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఇళ్లకు విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. వర్షాలు కురిసినప్పుడు, గాలి వీచినప్పుడు తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పంట చేన్లలో తీగలు చేతికందే ఎత్తులో ఉన్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. లక్ష్మణచాంద, లోకేశ్వరం మండలాల్లో ఈ పరిస్థితి ఉంది.

తక్కువ ఎత్తులో వైర్లు..

లోకేశ్వరం మండలం రాయపూర్‌కాండ్లీ, అర్లి, గొడిసెరా ప్రాంతంలో ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ అమర్చారు. ఇళ్లపై తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతూ ప్రమాదరకంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గొసెరా, అర్లి, రాయపూర్‌కాండ్లీ, వట్టోలి గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వట్టోలి నుంచి ధర్మోర వెళ్లేదారిలో తీగలు కింది ఉన్నాయి. అటు గుండా వెళ్లే మక్కలు, వడ్ల లారీలు వెళ్తే వట్టోలి సమీపంలో వేలాడే తీగలను కర్రతో ఎత్తాల్సిందే. ఇదిలా ఉంటే, లోకేశ్వరం నుంచి పంచగుడి వరకు అక్కడక్కడ ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని ధర్మోర క్రాస్ రోడ్డు నుంచి సబ్‌స్టేషన్ వరకు స్తంభాలు రోడ్డుపై వస్తున్నాయి. శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తొలగించకపోవడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి.

– లోకేశ్వరం ఠాణా ఎదుట గల కాలనీలో 15 స్తంభాలు ఏర్పాటు చేసి కరెంట్ సరఫరా చేస్తున్నారు. ఇళ్లకు దూరంగా స్తంభాలుండడంతో ఆయా కుటుంబాల వారు సర్వీస్ వైర్‌తో కనెక్షన్ ఇచ్చుకుని సరఫరా చేసుకుంటున్నారు. ఈ లెక్కన ఒక్కో స్తంభానికి 15 నుంచి 20 వరకు కనెక్షన్లు ఉండడంతో ఏ తీగ ఎక్కడిదో గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది. వర్షం, గాలి సందర్భాల్లో ఒకచోట స్పార్క్ వచ్చిందంటే మిగతా కనెక్షన్లకు అదే పరిస్థితి వస్తోంది. ఈ స్తంభాల గుండాల నుంచి వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



లోకేశ్వరం ధర్మోర క్రాస్ నడిరోడ్డుపై ఉన్న స్తంభం

స్తంభాలు ఏర్పాటు చేయాలి



రాయపూర్‌కాండ్లీలో ఏర్పాటు చేసిన స్తంభాలు సరిపోవడం లేదు. ఒకే స్తంభానికి అధిక సంఖ్యలో కనెక్షన్లు ఇచ్చుకుని ఇళ్లకు సరఫరా చేయాల్సిన పరిస్థితి. గాలివాన సమయాల్లో తీగలు తెగిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి స్తంభాలు ఏర్పాటు చేయాలి.

– ప్రవీణ్, రాయపూర్‌కాండ్లీ

నివేదించాం

కొత్తకాలనీలో స్తంభాలు ఏర్పాటు చేస్తాం. వేలాడుతున్న తీగలను సరిచేస్తాం. లోకేశ్వరం –పంచగుడి రోడ్డుపై ఉన్న స్తంభాలు తొలగిస్తాం. కాలం చెల్లిన తీగలు, స్తంభాల విషయమై ఉన్నతాధికారులకు నివేదించాం.

– శివకుమార్, విద్యుత్ ఏఈ లోకేశ్వరం



రాచాపూర్–పీచర దారిలో విద్యుత్ తీగలు



రాచాపూర్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్

లక్ష్మణచాంద మండలంలో..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లక్ష్మణచాంద మండలంలోని గ్రామాల్లో రైతుల చేనుల్లో తీగలు చేతికందేలా, కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు కిందకు ఉండి ప్రమాదకరంగా ఉన్నాయి. గత పదిరోజుల క్రితం రాచాపూర్, పొట్టపెల్లి(కే) గ్రామాల్లో వర్షాలకు పదుల సంఖ్యలో స్తంభాలు విరిగిపోయాయి. పొట్టపెల్లి (కే) గ్రామంలో అధికారులు కొన్నిచోట్ల స్తంభాలు ఏర్పాటు చేయగా, మరికొన్ని చోట్ల వేయలేదు. రాచాపూర్‌లోని పంట చేన్లలో విరిగిన చోట స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయలేదు. రాచాపూర్ నుంచి పీచర వెళ్లేదారిలో పలుచోట్ల విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదు. దీంతో కూరగాయల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉండడంతో రాచాపూర్ గ్రామ రైతు చిన్నయ్యతోపాటు మరికొందరు ఆవేదన చెందుతున్నారు.

పట్టించుకోవాలి



వర్షానికి స్తంభం విరిగిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కింద పడడంతో విద్యుత్ సరఫరా లేదు. బెండకాయ, బీర తదితర కూరగాయలు ఎండిపోతున్నాయి. అధికారులు పట్టించుకోవాలి.

– చిన్నయ్య, రైతు రాచాపూర్

చర్యలు తీసుకుంటాం

ఇటీవల కురిసిన వర్షాలకు స్తంభాలు విరిగాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కిందపడ్డాయి. వాటి స్థానంలో స్తంభాలను పొట్టపెల్లి(కే)లో వేశాం. రాచాపూర్‌లో విద్యుత్ సరఫరా చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

– మహేష్, ఏఈ, లక్ష్మణచాంద

అటెన్షన్ ప్లీజ్ — రోడ్డు బాగు చేయరూ..



లక్ష్మణచాంద: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చింతల్‌చాంద సమీపంలోని వాగుపై గల బ్రిడ్జిపై రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఏమాత్రం ఆదమరిచినా ప్రయాణికులు వాగులో పడిపోయే ప్రమాదం ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్డును బాగుచేయాలని మండల వాసులు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: అంజనేశ్వర్, ఏఈ, ఆర్అండ్‌బీ సెల్: 70210 07310

వధూవరులకు ఆశీర్వాదం

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు కోండ్ర నరేశ్‌రెడ్డి సోదరుడి కుమార్తె వివాహానికి రాష్ట్రమంత్రి ఐకేరెడ్డి హాజరై ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు రాంకిషన్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు అల్లోల మురళీధర్‌రెడ్డి, అల్లోల సురేందర్‌రెడ్డి, నాయకులు అడ్వాల రమేశ్, రాజేశ్వర్, నరేశ్‌రెడ్డి, గణేశ్, జహీరొద్దీన్, లింగారెడ్డి, మోహన్ ఉన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి ఐకేరెడ్డి

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

కడెం: మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు.. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గాభవాని, నాయకులు మల్లేశ్, వాజీద్‌ఖాన్, భూషణం, రాజేందర్, సుమన్, ఆరీఫ్, రమేశ్, చాంద్, జైవంత్, నాగరాజు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న వెడ్మ బొజ్జు

ప్రతీ ఇంటా ఇంకుడుగుంత నిర్మించుకోవాలి

పెంబి: ప్రతీ ఇంటా ఇంకుడుగుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగాపూర్, వేణునగర్, షెట్‌పల్లి, జంగుగూడ గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. పలుచోట్ల ఇంకుడు గుంతల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



వేణునగర్‌లో ఇంకుడుగుంత స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీవో

గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన



హోమంలో పాల్గొన్న దంపతులు



ప్రతిష్ఠిస్తున్న పండితులు

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీలో 12 గ్రామ దేవతల(అడెల్లి పోచమ్మ, ముత్యలమ్మ, మహాలక్ష్మీమ్మ, ఈదమ్మ, ఊడవ్వలు)తదితర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు రాజశేఖర్ షార్లు బీంగల్, నందకేశ్వర్‌రావు పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు ఉదయం నుంచే గ్రామ దేవతలకు పూజలు చేశారు. సర్పంచ్ గజ్వేరి పోసాని, గ్రామస్తులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని బాదన్‌కూర్తిలోని శ్రీబెల్లాల పోచమ్మ శిలావిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. పండితులు రాజశేఖర్‌చారి, వెంటకచారి, సతీశ్‌లు వేదపారాయణం, గర్తపూజ, మంత్రశిలా విగ్రహప్రతిష్ఠ, నేత్రాత్మిలనం, దేనుదర్శనం, అమ్మవారి దివ్యదర్శనం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామవాసి అయిన హైదరాబాద్‌లోని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ హరిప్రసాద్‌రావును గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ పార్శపు శ్రీనివాస్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ శనిగారపు శ్రావణ్, ఉపసర్పంచ్ మాదాసు నవీన్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్: ఆలయాల అభివృద్ధి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం మార్కండేయ ఆలయ విగ్రహవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 600లకు పైగా ఆలయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పద్మశాలీల ఆరాధ్య దైవమైన మార్కండేయ స్వామి ఆలయ విగ్రహావిష్కరణకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని సన్మానించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, స్థానిక సర్పంచ్ రాజేందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలీద్, వీడీసీ అధ్యక్షుడు నారాయణ, బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపీటీసీ పోతన్నయాదవ్, గన్నోర సర్పంచ్ లావణ్య కిష్టయ్య, బ్రాహ్మన్‌గాం సర్పంచ్ రాంరెడ్డి, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ

మండలంలో నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపు ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన మాట మేరకు జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు 60 మందికి టీషర్టులు పంపిణీ చేశారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాక్షించారు.

దర్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా: బాసరలోని సైలానీబాబా దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, నాయకులు ఆదివారం దర్గాలో ప్రార్థనలు చేశారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పనులు చేస్తున్న సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని ఖానాపూర్ మహాలక్ష్మి నూతన ఆలయ నిర్మాణానికి కమిటీ సభ్యులు, వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం భూమిపూజ చేశారు. ఎలిశెట్టి లింగేశ్వర్, సతీశ్‌రావు దేశ్‌పాండే, అల్లాడి వెంకటేశ్వర్లు, రవికాంత్, భీమేశ్వర్, భూమన్న, రవిచరణ్, ఇస్తారి తదితరులు ఉన్నారు.

నిత్యావసరాలు అందజేత

కడెం: మండల కేంద్రానికి చెందిన మతిస్థిమితం లేని చంద్రహాస్ కుటుంబానికి ఏబీసీ రిసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆదివారం రూ.2 వేల విలువ గల నిత్యావసర సరుకులను అందజేశారు. నాయకులు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, రమేశ్, రహీం, గౌస్, తదితరులు ఉన్నారు.

ఈటలకు స్వాగతం



ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

సోన్: ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు కుమారుడు వెంకటేశ్ వివాహానికి వెళ్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటల రాజేందర్‌ను సోన్ మండలం గంజాల్ టోల్ ప్లాజా వద్ద నాయకులు ఆదివారం స్వాగతం పలికి సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు మార గంగారెడ్డి, రాథోడ్ సంతోష్, హైమద్, నవీన్, గంగాధర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంబి: మండల కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు భుక్య జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. నాయకులు మల్లేశ్, నర్సయ్య, మహేందర్, సరోజా, ధర్మేంధర్, అజయ్, భీంరెడ్డి, నవీన్, అహ్మద్ అలీ, భూమేష్, నాయకులు ఉన్నారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు



చదును చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఖానాపూర్: పట్టణంలో వానాకాలంలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లపై నాలుగో వార్డు పరిధిలో కౌన్సిలర్ నాయిని ప్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం మరమ్మతు చేపట్టారు. రోడ్లపై మొరం పోయించారు. బ్లేడ్ ట్రాక్టర్, మున్సిపల్ సిబ్బందితో చదును చేయించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

కుంటాల: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి రాజాబాపు పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రంథాలయ ఆవరణలో యువకులతో కలసి మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. యువకులు సాగర్, గజేందర్, ప్రవీణ్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్ తదితరులు హాజరవుతారని వివరించారు.

నల్లమబ్బులతో గుబులు..!



కుంటాల: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చిరుజల్లులతో వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో ఆకాశం మేఘావృతమైంది. దీంతో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న మక్కలు తడవకుండా రైతులు ముందస్తుగా అప్రమత్తమై ఇలా టార్పాలిన్లు కప్పి ఉంచారు.

బీజేపీలో చేరిక



కండువా కప్పి ఆహ్వానిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

సోన్: మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బీజేపీలో చేరారు. బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి..వారికి పార్టీ కండువా కప్పారు. బీజేపీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నాయకులు ముత్యపల్లి నరేశ్, హరీశ్‌రెడ్డి, మార గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.